మనం

చిత్తూరు | తిరుపతి

సోమవారం 4, ఆగస్టు 2025

4 పేజీలు

ఎన్ హెచ్ 16-శ్రీసిటీ కూడలిలో మౌళిక వసతుల అభివృద్ధి

పారిశ్రామిక రవాణా బలోపేతం కొరకు గ్రేడ్-సెపరేటెడ్ జంక్షన్ నిర్మాణం

ప్రభుత్వం చొరవను ప్రశంసించిన శ్రీసిటీ ఎండీ

శ్రీసిటీ, ఆగస్టు 03, 2025: పారిశ్రామిక రవాణా సదుపాయాలను మెరుగు పరిచే చర్యల్లో భాగంగా జాతీయ రహదారి-16 (%చీన%-16) లోని శ్రీసిటీ ముఖద్వారం (ఎంట్రీ పాయింట్) వద్ద దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మౌళిక వసతుల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు శనివారం రాష్ట్రవ్యాప్తంగా వివిధ జాతీయ రహదారి ప్రాజెక్టు పనులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, ఏపీ ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు లు వర్చువల్‌గా పునాది వేశారు. వీటిలో ఫ్లైఓవర్లు, బైపాస్‌లు, రోడ్డు విస్తరణ మరియు ఓవర్‌బ్రిడ్జిల నిర్మాణం ఉన్నాయి. ఇవన్నీ ఆంధ్రప్రదేశ్‌ను లాజిస్టిక్స్ మరియు పారిశ్రామిక శక్తి కేంద్రంగా మార్చడం లక్ష్యంగా నిర్దేశించపడ్డాయి.

శ్రీసిటీ ఎంట్రీ పాయింట్ వద్ద కీలక మౌళిక సదుపాయాల ప్రాజెక్టులో రూ.45 కోట్ల పెట్టుబడితో 900 మీటర్ల గ్రేడ్-సెపరేటెడ్ జంక్షన్ నిర్మించనున్నారు. ఇది %చీన%-16 పై ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ ప్రవాహాన్ని కొనసాగిస్తోంది. తద్వారా, శ్రీసిటీలోకి ప్రవేశించే, నిష్క్రమించే వాహనాలకు ప్రత్యేక అండర్‌పాస్ సదుపాయం కలుగుతుంది. ఇష్టారాజ్యంగా లింక్ రోడ్ల ద్వారా జాతీయ రహదారిపై ప్రవేశించడం, రోడ్డుపై వాహనాలను ఆపడం వంటి

సమస్యలకు 'చెక్ ' పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన అనంతరం శ్రీసిటీ, చెన్నై, నెల్లూరు, కృష్ణపట్నం పోర్టు వంటి కీలక గమ్యస్థానాల మధ్య కనెక్టివిటీని గణనీయంగా పెంచుతుంది. కార్గో ట్రక్కులు, కార్మికుల రవాణా బస్సులకు ఏర్పడే జాప్యాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

ప్రస్తుతం, హైవే కూడలి వద్ద భారీ వాహన ట్రాఫిక్ కారణంగా ఆల్‌స్టామ్ మెట్రో కోచ్ ట్రాలీలు, భారీ %ఎ=ఎ% ట్యాంకులు వంటి పొడవాటి కార్గో వాహనాలు %చీన%-16 లో ప్రవేశించడానికి తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి . అదేవిధంగా, శ్రీసిటీలోకి ప్రవేశించే, నిష్క్రమించే ఉద్యోగుల రవాణా బస్సులు గణనీయమైన జాప్యాన్ని చవిచూస్తున్నాయి. కొత్తగా ఏర్పాటు కానున్న 'గ్రేడ్ సెపరేటర్' ఈ అడ్డంకులను తొలగిస్తుంది. ఈ అభివృద్ధిని స్వాగతించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, "దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చినందుకు సంతోషంగా ఉంది. ఇది కార్గో ఇతర వాహన రవాణాను చాలా సులభతరం చేస్తుంది. పరిశ్రమలు మరియు ఉద్యోగులకు అత్యంత ప్రయోజనాన్ని చేకూరుస్తుంది" అని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీల చురుకైన నాయకత్వంలోని ఈ రాష్ట్రవ్యాప్త మౌళిక వసతుల ప్రాజెక్టులు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిలో ఒక ప్రధాన ముందడుగుగా ఆయన పేర్కొన్నారు. ఇది వైజాగ్-చెన్నై పారిశ్రామిక కారిడార్ సామర్థ్యాన్ని విస్తరించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ కు విస్తృత ఆర్థిక అవకాశాల సృష్టికి సహకరిస్తుందని డాక్టర్ సన్నారెడ్డి అభిప్రాయపడ్డారు.

కాగా, రోడ్డు, రైలు రవాణా అనుసంధానం, సమీపంలో పలు ఓడరేవు సదుపాయాలను కలిగివుండి, ఇప్పటికే శ్రీసిటీ ప్రపంచ తయారీ పరిశ్రమలకు ఆకర్షణీయ గమ్యస్థానంగా మారింది. ప్రస్తుతం ఈ మౌళిక సదుపాయాల పెంపు ద్వారా పెట్టుబడి అవకాశాలను మరింత మెరుగుపరచనుంది.



57 ఏళ్లమిత్ర బంధం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు స్నేహితుడు

ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం

కుప్పం ఆగస్టు 3 మనం న్యూస్:కుప్పం నియోజకవర్గము సంబంధించి 57 ఏళ్ళ మిత్ర బృందం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని కుప్పం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్ మునిరత్నం తనఅనుభూతులనుపంచుకున్నారు. 1967లో తిరుపతి లో చంద్రబాబునాయుడు తో పీఎస్. మునిరత్నంఎస్వీ యూనివర్సిటీ కలిసి చదువుకున్నారుఅప్పట్లో విద్యార్థినాయకుడిగా చంద్రబాబు నాయుడు విద్యార్థులను నడిపించినట్లు ఈ సందర్భంగా పాత జ్ఞాపకాలను గుర్తు చేశారు. కుప్పం నుంచి శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటి నుంచిస్నేహ బంధం మరింత బలపడిందని ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం తెలిపారు

కర్ణాటక రాష్ట్ర గవర్నర్

గౌరవనీయులైన థావర్ చంద్ గెహ్లోట్ బెంగళూరు నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి ఈరోజు చిత్తూరు ఆర్ అండ్ బి అతిథి గృహమునందు నాలుగున్నర గంటలకు విశ్రాంతి తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గవర్నర్ రోడ్డు మార్గం ద్వారా తిరుపతి బయలుదేరి వెళ్లారు. పై కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు, వీడియో క్లిప్పింగ్స్

ఎఐసీసీ నేషనల్ అడ్వకేట్ కాన్ఫ్ రెన్స్ లో పీలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బాలిరెడ్డి.

కలికిరి ఆగస్టు 3 మనం న్యూస్ :న్యూఢిల్లీలో ఏఐసీసీ లా డిపార్ట్‌మెంట్ నిర్వహించిన నేషనల్ అడ్వకేట్ కాన్ఫరెన్స్ లో పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ , న్యాయవాది బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాది డాక్టర్ అభిషేక్ మను సింఘ్వి అధ్యక్షత వహించారు.ఏఐసిసి లీగల్ కాన్ఫ్లేవ్ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సీనియర్ కాంగ్రెస్ నేతలు, ప్రముఖ న్యాయ నిపుణులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఈ అరుదైన గౌరవం కల్పించిన పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశాల ద్వారా పెద్దల నుండి ఎంతో నేర్చుకున్నాని తెలిపారు. పెద్దల ప్రసంగాలు ఇచ్చిన స్ఫూర్తి తో ఉత్సాహం తో పనిచేసి కాంగ్రెస్ పార్టీ నీ కేంద్రం లో మరియు రాష్ట్రం లో అధికారం లోకి తేవడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

గంగాలు రేవు దగ్గర వెలిసిన బాలసుబ్రమణ్యం స్వామి దర్శించుకున్న ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

కుప్పం ఆగస్టు 3 మనం న్యూస్:కుప్పం మండలం నూలుకుంట గ్రామపంచాయతీ పాలారు నది ఒడ్డున గంగాల రేవు దగ్గర వెలిసిన బాలసుబ్రమణ్య స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ,మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు రాజ్ కుమార్ మరియు టిడిపి కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకున్నారు

స్నేహితుల దినోత్సవం సందర్భంగా తిరుమల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం

తిరుపతి,ఆగస్టు 03,మనం న్యూస్:తిరుమలలోని శ్రీ వెంకటేశ్వర హైస్కూల్ లో 1996 - 1997 పదోవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు 28 సంవత్సరముల తరువాత ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని ఒక ప్రముఖ హోటల్లో ఏర్పాటు చేసుకున్న తిరుమల పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఆద్యంతం ఆహ్లాదకరంగా సాగింది.ఈ ఆత్మీయ కలయిక కార్యక్రమానికి విచ్చేసిన స్నేహితులందరూ గత 28 సంవత్సరాలకు ముందు తిరుమలలో 10వ తరగతి విద్యను అభ్యసించిన సందర్భంలోని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ తమ క్షేమ సమాచారాలను ఒకరికి ఒకరు పంచుకుంటూ ఎంతో సరదా సరదాగా గడిపారు. స్నేహితుల దినోత్సవం సందర్భంగా కేకును కట్ చేసి స్నేహితులందరితో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.



కంటికి దూరమైన మనసుకు దగ్గరగా ఉండేదే స్నేహమని ప్రతిరోజు మనం మాట్లాడుకోకుండా గాని మనకు అవసరమైనప్పుడు మనకు ధైర్యం ఓదార్పు చెప్పే నేస్తం ఉన్నాడని నమ్మకం మనకు కొండంత ధైర్యాన్ని మనసుకు ఉపశమనాన్ని ఇస్తుందని అందుకే నిజమైన స్నేహితులు కంటికి దూరమైన మనస్సుకు దగ్గరగా ఉంటారని ఒక్కొక్కసారి కుటుంబ సభ్యులతో కూడా చెప్పుకోలేని కొన్ని సమస్యలను కూడా మన ఆత్మీయ స్నేహితులతో నిర్మొహమాటంగా చర్చించుకోవడం స్నేహితులుగా మనకున్న గొప్ప వరమని చర్చించుకున్నారు. గత సంవత్సరంలో ఇకపై ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం రోజున స్నేహితులతో కలసి సరదాగా గడిపేందుకు నిర్ణయం తీసుకున్నారు ఆ నిర్ణయానికి కట్టుబడి ఈ రోజున స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసి స్నేహితులందరూ కలిసి ఎంతో సంతోషంగా ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన స్నేహితులందరూ కలిసి ఈ సందర్భంగా ఒక నిర్ణయం తీసుకున్నారు 2027 వ సంవత్సరానికి మనం పదవ తరగతి విద్యనభ్యసించి 30 సంవత్సరాల అవుతున్న కారణంగా 2027 వ సంవత్సరంలో వచ్చే స్నేహితుల దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించుకోవాలని కలిసికట్టుగా తీర్మానం చేశారు.

కల్తీ నూనె విక్రయాలపై చర్యలకు బీజేపీ నేత సామంచి శ్రీనివాస్ ఆరోగ్యశాఖ మంత్రికి విజ్ఞప్తి

3 లో

ఎవ్వరు అధైర్య పడకండి.. అండగా నిలబడతా..!

పచ్చని పల్లెల్లో రాజకీయ దాడులు మంచిది కాదు

మంచితనాన్ని చేతకాని తనంగా తీసుకుంటున్నారు

టీడీపీ నేతల దాడిలో గాయపడ్డ వ్యక్తికి మోహిత్ రెడ్డి పరామర్శ

పాకాల ఆగస్టు 4.మనం న్యూస్:టీడీపీ నాయకులు చేస్తున్న దాడులకు ఎవ్వరు అధైర్యపడకండి.. మీ అందరికీ అండగా నిలబడతా... గత ప్రభుత్వంలో మనం అధికారంలో వున్నా ఆ పార్టీ వాళ్లను ఏమీ అనలేదు.. ఎవ్వరినీ ఇబ్బంది పెట్టలేదు.. అయినా మన వాళ్లపై రాజకీయంగా దాడులు చేసి రక్తం కళ్ల చూస్తున్నారు.. ఎవ్వరినీ వదిలేది లేదు.. మనకు సమయం వచ్చేంత వరకు వేచి చూడాలి.. మన మంచితనాన్ని వాళ్లు చేతకాని తనంగా తీసుకుంటున్నారు.. భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు.. పచ్చని పల్లెల్లో రక్తపాతం తెచ్చి పెడుతున్నారు. ఇది భవిష్యత్తులో ఎవ్వరికీ మంచిది కాదని చంద్రగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వకర్త చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి హెచ్చరించారు.

పాకాల మండలం మద్దినాయనపల్లి పంచాయతీ కొత్త వడ్డిపల్లికి చెందిన ఉప సర్పంచ్ ఈశ్వరయ్యను అదే పంచాయతీకి చెందిన టిడిపి నాయకులు ఇటీవల దాడి చేసి గాయపరిచారు. నెల్లూరు జిల్లా పర్యటనలో మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ ప్రెస్‌మీట్ పెట్టి చంద్రబాబుపై చేసిన విమర్శలను తన వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకున్నందుకు ఈశ్వరయ్యపై దాడి చేశారు. తన వ్యవసాయ పొలం దగ్గర ఈశ్వరయ్య పనిచేసుకుంటుండగా మూకుమ్మడిగా టీడీపీ నేతలు దాడి చేయడాన్ని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ద్రుష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఈశ్వరయ్య ఇంటికి చేరుకుని పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చురుగ్గా పార్టీ పట్ల వ్యవహరించే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై విచక్షణారహితంగా దాడులు చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. దీంతో గాయపడిన ఈశ్వరయ్య తన ప్రాణం ఉన్నంత వరకు జగనన్న సైనికునిగా చెవిరెడ్డి వదిలేది లేదని చెప్పడంతో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆ కుటుంబానికి అండగా నిలబడతానని మాట ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన బండి చంగల్రాయులు కుమారుడికి వివాహం జరగడంతో వారి ఇంటికి వెళ్లి నూతన వధూవరులను ఆత్మీయంగా పలకరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దామలచెరువు నందు పాకాల మండల కో ఆప్షన్ సభ్యులు కాజా మస్తాన్ సతీమణి షాబీర బీ రెండు రోజుల క్రితం మరణించడంతో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

ప్రజలకు సేవ చేసే పార్టీ నే అధికారంలోకి రావాలి!

వైఎస్ఆర్సిపి పార్టీతోనే అది సాధ్యం!

వైయస్సార్ సిపి రాష్ట్ర మేధావుల వేదిక కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి

పూతలపట్టు ఆగస్టు 3(మనం న్యూస్): ప్రజల సేవ కోసం అహర్నిశలు కష్టపడి ప్రజల మన్నన పొంది ప్రజల కోసమే ప్రాణాలు పణంగా పెట్టిన దివంగత ఆంధ్ర రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు అయిన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు ఆయన అవసరం ఎంతో ఉందని అలాంటి వ్యక్తి మన రాష్ట్రానికి కావాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల వేదిక కార్యదర్శి పూతలపట్టు జగదీశ్వర్ రెడ్డి కొనియాడారు ఈ సందర్భంగా ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తూ చిత్తూరు జిల్లా అను పల్లి రచ్చబండ కార్యక్రమానికి హెలికాప్టర్లో వస్తూ ప్రమాదంలో వైయస్ రాజశేఖర్ రెడ్డిమృతి చెందిన సంఘటన అందరికీ తెలిసింది తండ్రి రాజశేఖర్ రెడ్డిబాటలో అడుగులు వేసి ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తూ ప్రజా మన్నన పొందుతున్న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఎదుర్కోలేక ఇబ్బందులు పెట్టడం కోసం కొన్ని పార్టీలు ఏకమై పన్నాగం పని తున్నారు అన్నారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ప్రజల కోసమే నిత్యం పరితపిస్తాడని ఆయన కొనియాడారు అతని అడగజాల్లో నడుస్తూ ముందుకు వెళుతున్న నాయకులను చూసి ఓర్వలేక వారిపై తప్పుడు ప్రచారం చేసి కేసులు బనాయిస్తున్నారన్నారు ప్రజల మన్ననలు పొందాలంటే కేసులు పెడితే రాదని అభివృద్ధి చేసే నాయకుడు జగన్మోహన్ రెడ్డి లాంటి నాయకుడు అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు ఒక మనిషి ప్రజాదారణ పొందాలంటే ఎంతో కష్టపడలే కానీ అది రాదని తెలియజేశారు జగన్మోహన్ రెడ్డి కార్యక్రమాలు ఎక్కడ చేపట్టిన అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు అడ్డంకులను తట్టుకుని నిర్బంధాలకు భయపడకుండా వేలాదిమంది వైసీపీ అభిమానులు కార్యకర్తలు ప్రజలు భారీగా తరలివచ్చి ఆయన కార్యక్రమాన్ని విజయవంతం చేసి చూపిస్తున్నారన్నారు కనీసం కార్యక్రమాలకు హాజరవుతున్న కార్యకర్తల పైన కూడా కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు ఇలాంటి సంఘటనలు ఎన్ని ఎదురైన ఎన్ని ఆటంకాలు సృష్టించి కార్యకర్తలని అడ్డుకోవాలని చూసిన భయపడే ప్రసక్తే లేదన్నారు దీనికి ఉదాహరణ ఇటీవల చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం నందు బంగారు పాల్యం మార్కెట్ యార్డ్ సమీపన జరిగిన కార్యక్రమం నెల్లూరు జిల్లా నందు జరిగిన జగన్మోహన్ రెడ్డి కార్యక్రమమే దీనికి నిర్దర్శనం అన్నారు ఈ కార్యక్రమాన్ని అడ్డుకున్న కేసులు పెట్టిన వైఎస్ఆర్సిపి పార్టీకి ఉన్న ఆదరణ ఏమాత్రం తగ్గదని రోజు రోజుకి ఆదరణ పెరిగి పార్టీకి బలం సేవ కోరుతుందన్నారు రాష్ట్ర అధికార పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించి పాలన సాగించడం సంక్షేమ పథకాలు ఎగ్గొట్టి ప్రజలకు ఎంత బకాయిలు పడ్డారనేది ప్రజలకు అర్థమైందని ఆయన తెలిపారు జరిగిన నష్టాన్ని ప్రజలకు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైసీపీ పార్టీని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందనే ఆయన తెలియజేశారు

ఘనంగా ప్రారంభమైన రామకృష్ణ మిషన్ దశమ వార్షికోత్సవ వేడుకలు

తిరుపతి, ఆగస్టు 3 మనం న్యూస్: తిరుపతి రామకృష్ణ మిషన్ ఆశ్రమ దశమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. తిరుపతి ఆశ్రమ కార్యదర్శి సుకృతానంద జీ, నెల్లూరు ఆశ్రమ కార్యదర్శి హృదానందజీ, తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్షులు గంగవరం శ్రీదేవి జ్యోతి ప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. తరువాత స్వామీజీలు వేద మంత్ర పఠనం చేశారు. స్వామి సుకృతానందజీ మాట్లాడుతూ అందరికి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని ఇవ్వడానికి రామకృష్ణ మిషన్ స్థాపించబడిందని అన్నారు. తిరుపతి విభాగం 1995లో స్థాపించామని, ఇక్కడ సేవా కార్యక్రమాలు చేపట్టడానికి వెంకటేశ్వర స్వామి అవకాశం ఇచ్చారని అన్నారు.శరీరం శాశ్వతం కాదని, ఆత్మ శాశ్వతమని, అందరం పరబ్రహ్మ నుంచే వచ్చామని, మళ్లీ అక్కడికే వెళతామని వివరించారు. భగవన్నామ స్మరణ చేయాలని శారదా మాత చెప్పారని గుర్తు చేశారు. ఇంకా భక్తులకు శారదా మాత ఆధ్యాత్మిక సూచనలు అనే అంశంపై ప్రసంగించారు. స్వామి హృదానందజీ గృహస్థ భక్తులకు శ్రీ రామకృష్ణ ఉపదేశం గురించి మాట్లాడుతూ మనస్సు భగవంతుని మీద నిలవాలంటే సత్సంగమం, సదసద్విచారం, ఏకాంతవాసం, మామనస్య మాధ్యచ లాంటి వాటి వల్ల సాధ్యమని చెబుతూ వాటి గురించి వివాయించారు. తరువాత గంగవరం శ్రీదేవి జగన్మాత భక్తాగ్రేసరుడు స్వామి వివేకానంద అని తెలిపే పలు అంశాల గురుంచి చెప్పారు. తమిళనాడు రాణిపేట కు చెందిన పారిశ్రామికవేత్త పక్యాల భాస్కర రావు రామకృష్ణ మిషన్ చేసే శివజ్ఞానే జీవ సేవ అనే అంశంపై ప్రసంగించారు. ఇటీవల రామకృష్ణ మిషన్ చేపట్టిన స్కిల్ దేవేలప్మెంట్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వామీజీలు సర్టిఫికెట్లు బహూకరించారు.

దుర్గ సముద్రంలో ఆకట్టుకున్న దుర్యోధన వధ

భక్తిశ్రద్ధలతో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం

నేడు శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామికి పుష్పయాగం

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలోని దుర్గ సముద్రం గ్రామంలో శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత మహోత్సవంలో భాగంగా ఆదివారం దుర్యోధనవధ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి , దుర్యోధన వధ ఘటం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఉదయం 10 గంటలకు మట్టితో ఆలయ ప్రాంగణంలో తయారుచేశారు. దుర్యోధన వధ ఘట్టానికి ముందుగా శ్రీ వెంకటేశ్వర నాట్య కళా మండలి కళాకారులు శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగ మడుగులో దాక్కుని ఉన్న దుర్యోధనుని భీమసేనుడు పట్టుకొని యుద్ధానికి దుర్యోధన ప్రతిమ దగ్గరకు లాక్కుని వచ్చే సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం దుర్యోధనుని మట్టి ప్రతిమపై భీమ, దుర్యోధన ముష్టియుద్ధం సాగించారు. దుర్యోధన వధ ఘటంలో కళాకారులు రాగయుక్తంగా ప్రేక్షకులకు అర్థమయ్యే రీతిలో దుర్యోధన, భీముని పాత్రధారులు దుర్యోధన వద్ద ఘటంలోని, పద్యాలు, పాటలను సంగీత స్వరాలతో కూడిన గానంతో పాడారు. చివరగా భీమసేనుడు దుర్యోధని తొడపై గదతో కొట్టి వధించాడు. దుర్యోధన వధతో మహాభారత యజ్ఞం (వార్షిక మహాభారత ఉత్సవాలు)ముగిసాయి.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి అగ్నిగుండ ప్రవేశం.

దుర్గ సముద్రం గ్రామాలలోని శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం కార్యక్రమాన్ని భక్తులు ఆదివారం సాయంత్రం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అగ్నిగుండంపై అగ్గి నిప్పులను పరిచి అగ్ని గుండానికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, చన్నీటి స్నానాలు ఆచరించి, అమ్మవారి కంకణాల కట్టుకొని,వేప పత్రి చేతుల పట్టుకుని శ్రీ ద్రౌపదీ అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని నెత్తిన పెట్టుకుని ఓం శక్తి నామ స్మరణలు, నడుమ సుమారుగా 100 మంది పైగా అగ్నిగుండ ప్రవేశం చేసినట్లు ఆలయ ధర్మకర్తలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నేడు పుష్పయాగం

దుర్గ సముద్రం గ్రామంలోని లోని శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వార్షిక మహాభారత ఉత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం 10 గంటలకు ఆలయంలో పుష్ప యాగం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పుష్ప యాగం కార్యక్రమానికి భక్తులు, మహిళలు, విశేషంగా పాల్గొనాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు

కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు రాజ్యాంగ పరిరక్షణ మహా పాదయాత్ర.

జెండా ఊపి యాత్రను ప్రారంభించిన కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్.

కుప్పం ఆగస్టు 3 మనంన్యూస్ :రాష్ట్రం నలుమూలల నుంచి భారీగా తరలివచ్చిన ఎస్సీ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ఎస్సీ ఉద్యోగులు, దళిత సంఘాల నాయకులు కుప్పం కు భారీగా తరలివచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ కోసం , మానవ హక్కుల పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సొంత నియోజకవర్గ కుప్పం నుంచి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు కొనసాగనుంది.కేంద్ర మాజీమంత్రి చింతామోహన్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. పాదయాత్ర విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా, త్రికరణ శుద్ధిగా కోరుకుంటున్నట్లు ఆకాంక్షించారు. దళితుల ఐక్యత వర్ధిల్లాలి రాజ్యాంగాన్ని కాపాడాలి జై భీమ్ నినాదాలతో కుప్పం దద్దరిల్లింది.

మీడియాతో చింతామోహన్ కామెంట్స్.కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిదళితులందరూ కన్నీటితో ఉన్నారు. కష్టాల్లో ఉన్నారుఎప్పుడూ కనపడని ఆందోళన నేడు ఎస్సీల్లో కనిపిస్తోంది. ముఖ్యంగా టీటీడీలో అంటరానితనం స్పష్టంగా కనిపిస్తోందనిఅన్యమతం పేరుతో ఒక నిరుపేద ఎస్సీ మహిళను ఉద్యోగం నుంచి తీసివేయడం దారుణం. చాలా బాధాకరం. వర్గీకరణను అందరూ వ్యతిరేకిస్తున్నారు. బిజెపి పాలనలో అరాచకం స్పష్టంగా ఉందిఅంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే, నేడు భారతదేశంలో అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాలు, అన్ని భాషల ప్రజలు కలిసి జీవిస్తున్నారు.భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయుడిపై ఉంది.

ఎస్సీ నాయకుల కామెంట్స్ ఎస్సీ మాల ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అశోక్ బాబు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్, చెన్నకేశవులు మాట్లాడుతూ, బిజెపి పాలనలో భారత రాజ్యాంగానికి పెను ముప్పు ఏర్పడిందన్నారుదళితులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయిందన్నారుప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై కేసులు పెట్టి, జైల్లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిగా వ్యతిరేకంగా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు

ఎస్సీల జనాభా పెరిగిందని, పెరిగిన జనాభాకు అనుగుణంగా, దళితులకు 20శాతంరిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు కల్పించాలని కోరారు.

ఎస్సీల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు, భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకునేందుకు కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేస్తున్నామని, తమ పాదయాత్రకు రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అడ్డంకులు, అవరోధాలు కల్పించకుండా, పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

ఆయా జిల్లాల్లో పాదయాత్ర ప్రవేశించినప్పుడు, స్థానిక ఎస్సీ నాయకులు, విద్యార్థులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రాజకీయాలకు అతీతంగా సాగుతున్న పాదయాత్రకు అన్ని పార్టీల్లోని మాల ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు సంఘీభావం ప్రకటించాలని కోరారుపార్టీలు, జెండాలు, అజెండాల పక్కనపెట్టి, ఐక్యత చాటాల్సిన సమయం వచ్చిందన్నారు.

ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్ బాబు, యమలా సుదర్శన్, అన్నవరపు కిషోర్, చెన్నకేశవులు, కులాయప్ప, మహానంది. వెంకట్, దుగ్గాని జయరాం, ప్రకాష్, తాళ్లపాక దాము తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన మాలల రాజ్యాంగ

బంగారుపాళ్యం ఆగస్ట్ 3 మనం న్యూస్. అటాస్తముగా ప్రారంభమైన మాల రాజ్యాంగం ఎస్సీ వర్గీకరణ పై అవగాహన నిర్వహిస్తున్న మాజీ ఎంపీ చింతామోహన్. ఆయన మాట్లాడుతూ.పరిరక్షణ యాత్ర రాజ్యాంగ పరిరక్షణ ఎస్సీ వర్గీకరణ క్రిమిలేయర్ రద్దు చేయాలని ఆగస్టు మూడవ తారీకు కుప్పం నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేపట్టిన మహా నాయకులు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దాసరి చెన్నకేశవులు మాల ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షులు పిల్లిబిల్లి అశోక్ బాబు గారు ఈరోజు రాష్ట్ర నలుమూల నుండి వచ్చిన మాల సోదరులు కలిసి కుప్పం అంబేద్కర్ విగ్రహం వద్ద అతి ముఖ్యమైన నాయకులకు దృశ్యాలతో సత్కరించి వారి ఉపన్యాసాలు పూర్తి అవగానే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాజీ మంత్రివర్యులు డాక్టర్ చింతామోహన్ పచ్చ జెండా ఊపగా జై భీమ్ నినాదాలతో కుప్పం పురవీధులలో మాలల ఐక్యతారాగం ప్రతిబింబించింది అందులో భాగంగా అంబేద్కర్ వాది మహాసముద్రం కృష్ణన్ రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ గారిని సన్మానిస్తున్న దృశ్యాలు అతను ఉపన్యాసం మరియు దళిత నాయకులతో కరచాలన జై భీమ్ జై అంబేద్కర్

ఖాజీపేట సెక్షన్ లో 9 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం.. ఒక స్మగ్లర్ అరెస్టు

అక్రమ రవాణాకు ఉపయోగించిన కారు స్వాధీనం

తిరుపతి క్రైమ్, ఆగస్ట్ 3,మనం న్యూస్:కడప జిల్లా ఖాజీపేట సమీపంలో ఒక ఎర్రచందనం స్మగ్లర్ ను అరెస్టు చేయడంతో పాటు, అతని వద్ద నుంచి 9ఎర్రచందనం దుంగలు, స్మగ్లింగ్ కు ఉపయోగించిన కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణ మేరకు, టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ జి. బాలిరెడ్డి మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఎస్ ఐ మురళీధర్ రెడ్డి టీమ్ స్థానిక ఎఫ్బీఓ లింగా నాయక్ తో కలసి శనివారం రాత్రి నుంచి ఖాజీపేట పరిధిలో కూంబింగ్ చేపట్టారు. పత్తూరు సమాధులు చేరుకునే సరికి ఒక కారులో కొందరు వ్యక్తులు ఎర్రచందనం దుంగలు లోడ్ చేస్తూ కనిపించారు. వారిని చుట్టుముట్టే సమయానికి వారు పారిపోయే ప్రయత్నం చేశారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు ఒక వ్యక్తిని పట్టుకోగలిగారు. అతనిని తమిళనాడుకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతని నుంచి 9ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. అతనిని దుంగలతో పాటు, తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. హెడ్ కానిస్టేబుల్ సుబ్రమణ్యం రాజు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నాదముని మృతదేహానికి నివాళులు ఘటించిన ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్,

పూతలపట్టు ఆగస్టు 3 (మనం న్యూస్): పూతలపట్టు మండలం గొడుగుచింత గ్రామానికి చెందిన నాదముని ఆకస్మికంగా గుండెపోటుతో ఆదివారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళి మోహన్ ఆదివారం ఆయన స్వగృహానికి చేరుకొని ఆయన పార్థవదేహానికి నివాళులు ఘటించారు ఎమ్మెల్యే మురళి మోహన్ సొంతగ్రమైన గొడుగుచింతలో ఈ విషాదం చోటుచేసుకుంది నివాళులు ఘటించిన అనంతరం ఆయన మృతుడు కుటుంబ సభ్యులను ఆదుకుంటానని వారిని ఓదార్చారు మృతుడు ఎమ్మెల్యేకు బంధువుల అవతారని గ్రామస్తులు తెలిపారు సోమవారం నాదముని అంత్యక్రియ ల జరుగు సందర్భంగా ఏర్పాట్ల గురించి ఆయన గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు

గో సంరక్షణ పథకానికి రూ 51 వేలు విరాళం

చౌడపల్లి ఆగస్టు 3 మనం న్యూస్: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయం ఆధ్వర్యంలో నడపబడుతున్న గో సంరక్షణ పథకానికి దాత రూ 51 వేలను విరాళంగా అందించారు ఈ మేరకు ఆదివారం ఆలయంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంకు దాతలు కృష్ణగిరి కి చెందిన అరుణ్ కుమార్ మౌనికలు నగదును అందించారు వీరికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

సమిష్టి కృషితో పార్టీని మరింత బలోపేతం చేద్దాం : వైకాపా



చౌడేపల్లి ఆగస్టు 3 మనం న్యూస్: సమిష్టి కృషితో వైకాపాను మరింత బలోపేతం చేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి అన్నారు ఆదివారం మండలంలోని పందిళ్ళపల్లి ఆమెని గుంట పనికిదొన పంచాయతీలకు చెందిన వైకాపా కమిటీలను ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా నాగభూషణ రెడ్డి ప్రసంగిస్తూ బాబు క్యూరీటి మోసం గ్యారంటీ ని ప్రతి పల్లెలోని ఇంటింటికి వెళ్లి ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేయాలన్నారు అందరం సంఘటితమై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిల ఆశయాలను నెరవేర్చుదామని అన్నారు అనంతరం వైకాపాకు చెందిన మహిళ విద్యార్థి యువజన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీల బాధ్యతలు విధివిధానాలను ఈ సందర్భంగా చర్చించారు ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రుక్మిణమ్మ సుధాకర్ రెడ్డి జంగాలపల్లి రమణ అనుప్రియ కుమార్ రాజా వెంకట్ రెడ్డి కృష్ణారెడ్డి లక్ష్మీదేవి బాబు మల్లీశ్వర్ రెడ్డి శ్రీనివాసులు రవి చంద్రారెడ్డి మంజునాథ్ హనుమంత్ రెడ్డి సాదిక్ భాష షంషీర్ కురపల్లి విజయ్ శెట్టిపేట శంకర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలేటమ్మ జాతర ప్రారంభం

సోమల ఆగస్ట్03 మనం న్యూస్సోమల మండలంలోని నెల్లిమంద పంచాయతీ ఎగువుపల్లె గ్రామస్తుల ఆధ్వర్యంలో పాలేటమ్మ జాతర ప్రారంభమైనది. ఆదివారం రాత్రి చాందిని బళ్లు ఊరేగింపు సోమవారం సాయంత్రం వరకు గ్రామస్తులు పూజలు నిర్వహిస్తారు. అనంతరం జాతర పూర్తి చేస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుని మృతి



చంద్రగిరి: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఇలా ఉన్నాయి. చిత్తూరు జిల్లా కుప్పం మండలం వి కోటకు చెందిన సాయి తేజ (21) అనే యువకుడు స్థానికంగా ఉండే ఓ ప్రైవేట్ కాలేజీలో విద్యను అభ్యసిస్తున్నాడు. వ్యక్తిగత పని నిమిత్తం ద్విచక్ర వాహనంపై తిరుపతి వైపు వెళుతుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది.ఈ ప్రమాదంలో సాయి తేజ అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారంతో చంద్రగిరి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు.అనంతరం మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బోయకొండ గంగమ్మ ఆలయంలో విశేష పూజలు.

చౌడేపల్లి ఆగస్టు 3 మనం న్యూస్:మండలంలోని శక్తి స్వరూపిణిగా విరాజిల్లుతున్న శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం అమ్మవారు విశేష అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రావణ మాసంలో ఆదివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం ఆధ్వర్యంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేసి, అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఆగస్టు 4 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా ఫిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు. అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

వైభవంగా వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం

తంబళ్లపల్లి మనం న్యూస్: మండలంలోని కన్యమడుగు పంచాయతీ చిన్న మాచి రెడ్డి గారి పల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీ వీరభద్ర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం వైభవంగా నిర్వహిస్తున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిల కృషి ఫలితంగా రూపాయలు 1.07 కోట్లు ఆలయాన్ని నూతనంగా నిర్మించారు.ఆదివారం ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆచార్యులు వేద పండితులు శాశ్వతంగా విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం, యజమాన సంకల్పం, పంచగవ్యం, యాగశాల పూజ,,రెండవ కాల హోమం, గణపతి లక్ష్మీ నవగ్రహ హోమం, రుద్ర హోమం,పూర్ణ పూర్ణాహుతి, మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. సోమవారం ఉదయం 6:00 నుండి హోమాలు నిర్వహించి స్పర్శాకుతి (ప్రాణ ప్రతిష్ట) యజమాన వస్త్ర సమర్పణ విశేష ద్రవ్య హృతి, మహా పూర్ణాహుతి, గోపూజ మంగళహారతి, మహా కుంభాభిషేకం నిర్వహిస్తారని అన్యమడుగు దాయాదులు, గ్రామ ప్రజలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం విజయవంతం

తిరుపతి, ఆగస్టు 3 : శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక కరకంబాడి రోడ్డు మార్గంలోని వినాయక సాగర్ పార్క్ ఆవరణలో జరిగిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. సంకల్ప హాస్పిటల్ డాక్టర్ లావణ్య, వైద్య సిబ్బంది సోమేశ్వరరావులచే జనరల్ చెకప్, భార్గవి డెంటల్?? హాస్పిటల్ డాక్టర్ భార్గవి,వైద్య సిబ్బందిచే దంత వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 200 మంది పైగా వాకర్సు ఈ వైద్య శిబిరంలో పాల్గొని ఉచితంగా వైద్య సేవలు పొందారు. వృద్ధాప్యంలో ఉన్న వ్యక్తులు తీసుకోవలసిన ఆహారపు అలవాట్లను గురించి డాక్టర్ లావణ్య, దంత సంబంధిత జాగ్రత్తల గురించి డాక్టర్ భార్గవి ఉదాహరణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు సాంబశివారెడ్డి కృష్ణమూర్తి రామకృష్ణారెడ్డి చంద్రారెడ్డి రామమూర్తి రాజు వెంకట్ రాయల్ సాయి కృష్ణమరాజు చిట్టి బాబు బసవయ్య శివారెడ్డి సుకుమార్ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

బంగారు పాల్యం మార్కెటింగ్ డైరెక్టర్ గురుస్వామికి ఘన సన్మానం



పూతలపట్టు ఆగస్టు 3) మనం న్యూస్):పూతలపట్టు మండలం పాల కూరుకు చెందిన గురుస్వామి కి బంగారు పాల్యం మార్కెటింగ్ డైరెక్టర్ గా నియమించినందుకు ఆదివారం పాలకూరు స్వగ్రామంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు చూడ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ షణ్ముఖంలెక్చరర్.పెద్దపాల్యం నాగరాజు తదితరులు పాల్గొన్నారు

పెద్దవంకలో నెలకొని ఉన్న కనక నాంచారమ్మని దర్శించుకున్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మరియు ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ



కుప్పం ఆగస్టు 3మనం న్యూస్:కుప్పం మండలం సంబంధించిపెద్దవంక గ్రామంలో నెలకొనయుండు శ్రీ కనక నాంచారమ్మ దేవాలయంలో ఆదివారం ఆడి - 18 మహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్పు మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్,మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం కనకనాంచారమ్మ దేవాలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలు అందించడం జరిగింది. ఇప్పటికే కనకనాంచారమ్మ దేవాలయం పునః నిర్మాణం కొరకు ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు 3.5 కోట్లు మంజూరు చేశారు. రానున్న రోజుల్లో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయనున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తెలిపారు.

కల్తీ నూనె విక్రయాలపై చర్యలకు
బీజేపీ నేత సామంచి శ్రీనివాస్ ఆరోగ్యశాఖ మంత్రికి విజ్ఞప్తి

ఆహార భద్రతా తనిఖీ వాహనం ప్రజల కోసం అందుబాటులో వచ్చేలా చర్యలు తీసుకోవాలి

తిరుపతి, ఆగస్టు 3:తిరుపతి నగరంలో కల్తీ వంట నూనె విక్రయాలు ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని, ఈ విషయంలో జిల్లా ఆహార భద్రతా అధికారుల నిర్లక్ష్యం బాధాకరమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేస్తూ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లారు . మార్కెట్లలో వివిధ నకిలీ బ్రాండ్ల నూనెను లేబులింగ్ లేకుండా విక్రయిస్తున్న వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు ఫిర్యాదు చేసి, వినతిపత్రం సమర్పించారు. కల్తీ నూనె వాడకంతో గ్యాస్, అజీర్ణం, గుండె మరియు లివర్ సంబంధిత వ్యాధులతో పాటు క్యాన్సర్ వంటి జబ్బులు కూడా అధికంగా వస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్, రేణిగుంట, బస్టాండ్, రైల్వే స్టేషన్, బైరాగిపట్టెడ ప్రాంతాల్లో అనధికారికంగా నూనెను విక్రయిస్తున్న వ్యాపారులు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే ప్రజల ఆరోగ్యాన్ని ముప్పు పెట్టుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు పక్కన భోజన కేంద్రాలు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఈ నకిలీ నూనెను వినియోగిస్తున్నాయని ఆరోపించారు.2023 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం తిరుపతికి కేటాయించిన %ఖీశీశీ్ఱ ఝుటవ్ఏ శీఅ ఔప్రవవశ్రీం (ఖీఔ%) వాహనం ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడకపోవడం విచారకరమని, దీనిని తిరుపతిలో తనిఖీలకు వినియోగించాలని కోరారు. బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆర్ఎస్ ఫుడ్‌కోర్ట్‌లో పరీక్షించిన నూనె %వూవీ% విలువ 53గా ఉన్నా కూడా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర అనర్థాలకు దారితీయవచ్చని దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

బీజేపీ తరఫున సమర్పించిన ప్రధాన డిమాండ్లు:తిరుపతిలోని అన్ని ఆయిల్ డీలర్లపై తరచూ ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలి. నూనె నమూనాలు సేకరించి %ఖీఔ% ల్యాబ్ ద్వారా పరీక్షలు జరిపించాలి. నిర్లక్ష్యం చేసిన అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలిని కోరారు.ప్రజల అవగాహన కోసం ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని,ఆహార భద్రత పరీక్షల వాహనాన్ని మార్కెట్లలో వినియోగంలోకి తేవాలి

ఈ విషయంలో వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులతో పాటు కోలా ఆనంద్ భాను ప్రకాష్ రెడ్డి బిజెపి ప్రధాన కార్యదర్శి డాక్టర్ నరేష్, బీడీ బాలాజీ, నరేష్ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

1974-1975సం" పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం...

చంద్రగిరి ఆగస్టు 3 మనం న్యూస్ : అద్భుతం మహాద్భుతం పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవం. వయసు మీరిన మనమందరం ఆరోగ్య సూత్రాలను పాటించి క్షేమంగా ఉండాలి అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి కోరారు . ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగాచంద్రగిరి ప్రభుత్వ పాఠశాలలో 1974-75 వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు 50 సంవత్సరాలు పూర్తి కావడంతో ఆదివారం తమ తోటి విద్యార్థి, అసోసియేషన్ అధ్యక్షులు నాగయ్య గారి పల్లికి చెందిన సంద్ర సిద్దయ్య గార్డెన్ లో స్వర్ణోత్సవ వేడుకలు రిసార్ట్స్ ను తలపించే విధంగా శ్రీ వారి పాదాల చెంత వన భోజనం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి చదివిన తమకందరికీ 65 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో తోటి సహచరులందరూ ఆరోగ్య సూత్రాలను పాటించి సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. తమతో పాటు విద్యనభ్యసించి మరణించిన సహచరులకు ముందుగా కొద్దిసేపు మౌనం పాటించి నివాళులు అర్పించారు. అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మోహన్ రెడ్డి అధ్యక్షతన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమం జరిగింది. అధ్యక్షులు సంద్ర సిద్ధయ్య నాయుడు, ఉపాధ్యక్షులు చంద్రబాబు నాయుడు, అప్పయ్య శాస్త్రి, కార్యదర్శి పార్లపల్లి పరందామరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో సహచర పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమతో పాటు విద్యనభ్యసించిన పేద సహచరులకు తమ వంతు సహాయ సహకారాలను అందించాలని అలాగే సమాజానికి తమ వంతు సేవా కార్యక్రమాలను నిర్వహించాలని తీర్మానించారు. ఆదివారం ఫ్రెండ్షిప్ డే కావడంతో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అప్పుడప్పుడు పూర్వ విద్యార్థులైన తామందరం కలిసి మాట్లాడుకుంటే డాక్టరే అవసరం లేదని ఆకాంక్షించారు. వయసు మీరడంతో దురలవాట్లు కు దూరంగా ఉండి అవసాన దశలో కుటుంబ సభ్యులకు భారం కాకుండా ఉండేందుకు ప్రయత్నించాలన్నారు. వారి వారికి తెలిసిన ఆరోగ్య సూత్రాలపై మిత్రులకు అవగాహన కల్పించారు. పదవీ విరమణ పొంది వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారు కూడా ఈ స్వర్ణోత్సవ కార్యక్రమాలకు హాజరై పాలుపంచుకోవటం చాలా సంతోషదాయకమని సహచర మిత్రులు అభినందనలు తెలిపారు. సహచరులందరూ ఆనందోత్సవాల మధ్య కేకు కట్ చేసి తోటి మిత్రులకు పంచిపెట్టారు. తమ బ్యాచ్ విద్యార్థుల శుభ అశుభ కార్యక్రమాల వివరాలు ను తెలియపరిస్తే అందుబాటులో ఉన్న సహచర మిత్రులందరూ పాలుపంచుకోవాలని కోరారు. 2016 వ సంవత్సరం ప్రారంభించిన ఈ అసోసియేషన్ లోని సభ్యుల స్థానంలో నూతన సభ్యులను కమిటీకి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదిత్య మిచ్చిన సంద్ర సిద్దయ్య నాయుడుకు, భోజన వసతి కల్పించిన నేషనల్ ఇన్సూరెన్స్ కంపెనీలో డివిజనల్ మేనేజర్ గా పదవీ విరమణ పొందిన చంద్రబాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మిత్రులందరికీ గతంలో స్నేహితులతో గడిపిన అనుభవాలను గుర్తు చేసుకొన్న సందర్భంలో ఓ సభ్యుడు మాట్లాడుతూ తమ ఉపాధ్యాయుడు ఓ విద్యార్థిని భారతంలో ఓ పాత్ర గురించి మాట్లాడమనగా ఇడ్లీ పాత్ర గురించి మాట్లాడిన సంఘటన గుర్తు చేసి సభ్యులందరిని నవ్వించడం జరిగింది. ఈ సందర్భంగా చెన్నై నుండి వచ్చిన పిచ్చండ్రి పట్టుదండలతో సహచరులను సన్మానించారు.తమతో పాటు చదువుకొని ఉన్నత స్థానంలో ఉంటున్న వారు తమ సంబంధీకులకు ఉద్యోగ అవకాశాలను కల్పించటం ఇతరిత్రా సహాయాలపై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో 1974-75 వ సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థులు పాలు పంచుకున్నారు.

జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు ప్రాధాన్యత ఇచ్చి

టికెట్లు కేటాయించాలి
బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్

మదనపల్లె,ఆగస్టు 3, మనం న్యూస్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల కు ప్రాధాన్యత ఇవ్వాలని, దాంతోపాటు బీసీల జనాభా దామాషా ప్రకారం ఆయా రాజకీయ పార్టీలు సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి టికెట్లను కేటాయించాలని బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు బోడం రాజశేఖర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోడెం రాజశేఖర్ మాట్లాడుతూ బీసీ హక్కుల సాధనకు తాము ఎన్నో ఏళ్లుగా పోరాటాలు సాగిస్తూ ఉన్నామన్నారు. తమ పోరాట ఫలితంగా బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారందరూ ఏకతాటిపై వచ్చి తమ సత్తాను చాటుతున్నారన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం బీసీలు సత్తా చాటి రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. ఇందుకోసం కమిటీ నియమిస్తున్నట్లు తెలిపారు. బీసీల కు ఎలాంటి సమస్యలు వచ్చినా, ఏ ఇబ్బందులు తలెత్తినా తమ సంస్థ ముందుండి పోరాడుతుందని హామీ ఇచ్చారు. అనంతరం బిసి కమిటీలను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎం. వెంకటేశ్వర,రాయలసీమ ఉపాధ్యక్షుడిగా ఉప్పు వెంకటేష్, రాయలసీమ సహాయ కార్యదర్శిగా చామంతుల సిద్దయ్య, రాయలసీమ గౌరవ అధ్యక్షుడిగా షేక్ కరామత్ భాషా, రాయలసీమ సహాయ కార్యదర్శులుగా అమరనాథ్, సి. రామాంజ నేయులు, అన్నమయ్య జిల్లా యూత్ ఉపాధ్యక్షుడిగా గోవింద శ్రీనివాసులు, పార్లమెంట్ గౌరవాధ్యక్షుడిగా రమణ,అన్నమయ్య జిల్లా సలహా సహాయ కార్యదర్శులు గా బి.వెంకటేష్, బి. మహేశ్వర్, బి.కుమార్, కే ఎర్రప్ప లు నియమితులయ్యారు. అన్నమయ్య జిల్లా గౌరవాధ్యక్షులుగా బిఏ రాజు, జయన్న, డివిజన్ ఉపాధ్యక్షుడిగా వెంకట శివయ్య, అన్నమయ్య జిల్లా సహాయ కార్యదర్శిగా మోహన్,మదనపల్లె ఉపాధ్యక్షుడిగా రామకృష్ణ, మదనపల్లె గౌరవాధ్యక్షుడిగా కె. సూర్యనారాయణ, మదనపల్లి సహాయ కార్యదర్శిగా పి. శ్రీనివాసులు తంబళ్లపల్లి నియోజకవర్గ గౌరవాధ్యక్షుడిగా సిక్కె శ్రీనివాసులు ఎంపికయ్యారు.

విస్తృతంగా బాబు షూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం

కూటమి మోసాలను ప్రజలకు వివరిస్తున్న వైసిపి నాయకులు

బి.కొత్తకోట ఆగష్టు 3 మనం న్యూస్: తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కొత్తకోట మండలంలో వైసీపీ శ్రేణులు విస్తృతంగా బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఇందులో భాగంగా ఆదివారం మండలంలోని బీరంగి,గుడిపల్లి పంచాయతీలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ నిర్వహించారు.ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలను,వారు చేస్తున్న మోసాలను కరపత్రాలు రూపంలో అందజేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలను మోసం చేయడంలో సీఎం చంద్రబాబు నాయుడుకు మించిన వారు లేరని,కూటమి మంత్రులు నాయకులు ఆయనకు వత్తాసు పలకడం విడ్డురంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం చెప్పేది కొండంతా,చేసేది గోరంతా అని విమర్శించారు. హామీల అమలులో పూర్తిగా విఫలమైన కూటమి ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గుడిపల్లి సర్పంచులు గిరిజా రఘునాథ్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సాంబశివ,బి.కొత్తకోట పట్టణ వైసిపి అధ్యక్షుడు సి.ఆర్ చిన్నికృష్ణ,వెంకటరమణ,రవీంద్ర రెడ్డి ఎంపీటీసీ యాళ్లప్ప,కో- ఆప్షన్ నెంబర్ నాసర్,మాజీ సర్పంచ్ అమరనాథ్ రెడ్డి కంబాలపల్లి శంకర రెడ్డి,అది శంకర రెడ్డి,శంకర్ రెడ్డి,బాబు రెడ్డి వైస్ప్రెసిడెంట్ వెంకటప్ప,మరువపల్లి ఆనంద్ రెడ్డి,నరసింహుడు మరియు గుడిపల్లి,బీరింగి ప్రజలు పాల్గొన్నాయి.

ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే నిర్బంధాలా...?

సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు ఆగ్రహం

బి.కొత్తకోట ఆగస్టు 3 మనం న్యూస్ : సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 6వ మహాసభ ఆదివారం బి.కొత్తకోటలో పెద్దఎత్తున ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ జరిగింది.ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు బడా పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ,రైతుల భూములను కొల్లగొట్టడమే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేసేస్తున్నారని,కార్మికులకు కనీస హక్కులు లేకుండా,ప్రజాస్వామ్యం లేకుండా నియంతృత్వ పాలన సాగిస్తున్నదని,రైతుల ఆత్మహత్యలు లేకుండా ఉండాలన్నా,కార్మికులు న్యాయం చేయాలన్నా ఎర్రజెండా నాయకత్వాన జరిగే ప్రజా పోరాటాలకు రావాలని పిలుపునిచ్చారు.దళితులపైన మహిళలపై మైనార్టీలపైన జరుగుతున్న దాడులను ఎదుర్కోవాలని,భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే ఉద్యమాన్ని నడపాలని,అదేవిధంగా కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడం,స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాలపై పోరాటాలకు ప్రజలందరూ రావాలని పిలుపునిచ్చారు.ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి.కృష్ణప్ప,ఎం.సాంబశివ,పి.మురళి,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్,డిహెచ్ పియస్ జిల్లా అధ్యక్షులు హరికుమార్,కే. అంజనప్ప,ఎస్.బషీర్ ఖాన్,జి.రఘునాథ్,ఎం.అష్రఫ్ అలీ,ఎస్.తంబయ్య శెట్టి,ఎస్.సలీంభాష,బి.వేణుగోపాల్ రెడ్డి,నిజాముద్దీన్,అమరావతి,పి.నారాయణస్వామి,హెచ్.షమీము ల్లా,మల్లికార్జున,చౌడప్ప,గంగులప్ప,హబీబ్,మనోహర్,రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

జీడి నెల్లూరులో.. పలు ప్రారంభోత్సవాల్లో

పాల్గొన్న సీఎస్ఐ బిషప్ డా. శర్మ నిత్యానందం

గంగాధర నెల్లూరు మండలంలో సీఎస్ఐ వేలూరు అధ్యక్ష మండల పీఠాధిపతి రైట్ రెవరెండ్ డా. శర్మ నిత్యానందం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం న్యూ వేల్కూర్ గ్రామం సరిహద్దు కొండపై నూతనంగా నిర్మిస్తున్న సీఎస్ఐ చర్చి లో నూతనంగా ప్రముఖ ద్వారం ఏర్పాటు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎం. నాశంపల్లి గ్రామంలో పునర్నిర్మాణమైన సీఎస్ఐ చర్చ్, ప్రహరీ గోడను ప్రారంభించారు.కట్టక్రింద పల్లి హరిజనవాడలో బాధిత దినకరన్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదవశాత్తు మృతి చెంది దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తోబుట్టువులకు సీఎస్ఐ సంఘము అండగా ఉంటుందని భరోసా కల్పించారు. దినకరన్ కుమారుడి మృతికి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఎట్టేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ చర్చ్ గంట గోపురాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిషప్ డా. నిత్యానందం మాట్లాడుతూ..దేవుని పరిచర్యకు జీడీ నెల్లూరు మండలం ఎంతో ప్రముఖమైనదని, నాతో పాటు మా తండ్రి కూడా ఇక్కడ మొట్టమొదటి దేవుని సువార్త ప్రకటించి తన ఆత్మీయ జీవితంలో ఎదిగారని గుర్తు చేశారు.జీడి నెల్లూరు మండల బోధకులు రెవరెండ్ సురేష్ ను, మండలంలోని అన్ని చర్చిల ఉపదేశకులను, సంఘ పెద్దలను ఆయన అభినందించారు.దేవుని పరిచర్యలో మరింతగా జీడి నెల్లూరు మండలం ఎదగాలని ఆకాంక్షిస్తూ.. ప్రతి ఒక్కరికి ప్రభువైన ఏసుక్రీస్తు నామమును బట్టి ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో బిషప్ మాతృమూర్తి జెస్సీ సోఫియా శర్మ నిత్యానందం, స్థానిక బోధకులు సురేష్, మండలంలోని అన్ని సీఎస్ఐ సంఘాల ఉపదేశకులు, సంఘస్తులు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా న్యూ వేల్కూర్, ఎం నాశనంపల్లి, ఎట్టెరి సంఘంలో బిషప్ పీఠాధిపతికి కోలాట బృందంతో పాటు బోధకులు సంఘస్తులతో కలిసి పుష్పగుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.

వైకాపాలో చేరిన తెలుగుదేశం పార్టీ నాయకులు

చౌడేపల్లి ఆగస్టు 3 మనం న్యూస్: పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వైకాపాలో చేరారు మండలంలో జరుగుతున్న వైసిపి సంసాక ఎన్నికలు గ్రామ కమిటీల ఏకగ్రీవ ఎన్నికల్లో భాగంగా వైకాపా మండల అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు శట్టిపేట పంచాయతీ తోటకురపల్లి కి చెందిన కుమార్ రాజు సింగిరిగుంటకు చెందిన రమేష్ నాయుడు హరి లు వైకాపాతీర్థం పుచ్చుకున్నారు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మీద్దింటి శంకరనారాయణ మాజీ ఎంపీపీలు వెంకటరెడ్డి రుక్మిణమ్మ జంగాలపల్లి రమణ సుధాకర్ రెడ్డి షంషీర్ సాదిక్ కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అనారోగ్యాలతో



గ్రామ ప్రజలు కాలుష్య కోరల్లో కొత్త కండ్రికగ్రామం

ఏర్పేడు ఆగస్టు 03 మనం న్యూస్ :ఏర్పేడు మండలం మేర్లపాక పంచాయతీ పరిధిలో ఉన్న పుష్పత్ కర్మగారం నందు విపరీతమైన కాలుష్యంఫ్యాక్టరీ నుంచి వదిలి వేస్తున్నారు

ఈ కాలుష్య కోరల్లో కొత్త కండ్రిక గ్రామం అలాగే చుట్టు పక్కల చాలా గ్రామాలు పుష్పత్ కర్మాగారం నుంచి వెలువడే దుమ్ముతో కూడినటువంటి పొగతో గ్రామంలోని ఇళ్ళ మొత్తం నిండిపోతుంది. పైగా దీనివలన లో త్రాగునీరు కలుషితం అయ్యి దాని వలన అనేక రకాల తెలియని అనారోగ్య సమస్యలను గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్నారు ఇది ఇలాగే ఉంటే అంతుచిక్కని రోగాలతో ప్రాణం నష్టం కలిగే అవకాశం ఉందని ఇప్పటికైనా సంబంధించిన అధికారులు, నాయకులు స్పందించి సంబంధిత కర్మకారాన్ని పై కాలుష్యాన్ని నివారించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల వారు కోరుతున్నారు.

రేపు శ్రీ పల్లికొండేశ్వర ఆలయ పుష్కరణి భూమి పూజకు ఎమ్మెల్యే

రేపు అనగా సోమవారం నాగలాపురం మండలం సురుటపల్లి లోని శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర ఆలయ పుష్కరణి(కోనేరు) భూమి పూజ లో ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం గారు పాల్గొంటారు. ఉదయం 9 గంటలకు గౌరవ ఎమ్మెల్యే గారు సురుటపల్లి లోని శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయానికి చేరుకొని భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం స్వామి, అమ్మవార్లను దర్శించుకుంటారు.ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని కోరడమైనది.

గౌరవ జర్నలిస్ట్ మిత్రులకు ఆహ్వానం

జర్నలిస్టుల డిమాండ్ డే ను పురస్కరించుకొని రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో నిరసనలు తెలియజేసి అధికారులకు వినతిపత్రం ఇచ్చే కార్యక్రమాన్ని చేయాలని పిలుపునిచ్చారు ఈ మేరకు జిల్లా కేంద్రమైన చిత్తూరు గాంధీ విగ్రహం ఎదుట 1130 %ఖఎ% కు నియోజకవర్గం పరిసర నియోజకవర్గాలకు చెందిన ఏపీడబ్ల్యూజేఎఫ్ జర్నలిస్టు సభ్యులు హాజరు కాగలరని ఆహ్వానం పలుకుతున్నాము నిరసన తెలియజేసిన అనంతరం చిత్తూరులో ఒక్కరోజు పర్యటనలో భాగంగా మంత్రి సత్య కుమార్ పర్యటించనున్నారు జర్నలిస్టుల డిమాండ్లను వినత పత్రం ద్వారా తెలియజేసి మంత్రికి అందజేయాలని జిల్లా అధ్యక్షులు ప్రకాష్ తెలియజేసియున్నారు తదుపరి యూనియన్ కార్యాలయంలో సభ్యులకు హెల్త్ కార్డులు కట్టే విషయమై సమావేశం ఉండే అవకాశం ఉంది ప్రతి ఒక్క సభ్యుడు తమ అక్రిడేషన్ కార్డును వెంట తీసుకు రాగలరని జిల్లా అధ్యక్షులు ప్రకాష్ విజ్ఞప్తి చేసియున్నారు .చిత్తూరు నియోజకవర్గంలోని జర్నలిస్టు మిత్రులందరికీ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నాము. విప్లవ అభివందనాలతో చిత్తూరు నియోజకవర్గ అధ్యక్ష , కార్యదర్శ కేశవులు, బాలు

కడుపునొప్పి తాళలేక యువకుడి ఆత్మహత్య

చిత్తూరు జిల్లా/ బంగారుపాలెం ఆగస్టు 3: చిత్తూరు జిల్లా బంగారుపాలెం మండలం తుంబపాలెం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ వయసు 28 సంవత్సరాలు, ఇతను తీవ్రమైన కడుపునొప్పి తాళలేక శనివారం ఉదయం తమ పొలంలో పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడి ఉండడంతో తన కుటుంబ సభ్యులు కనుగొని ఆదివారం ఉదయం సిఎంసి ఆసుపత్రికి తీసుకెళ్లారు. కొంతసేపటికి చనిపోవడం జరిగింది. దీనిపై తన తండ్రి ఫిర్యాదు మేరకు బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు సీఐ కత్తి శ్రీనివాసులు తెలిపారు.

స్నేహితుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ యువ నాయకులు అభి.

బంగారుపాళ్యం ఆగస్టు 3.మనం న్యూస్: బంగారుపాళ్యం మండలానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు అభి చిత్తూరు నందు దేవి బాల మందిర్ స్కూల్ నందు అధికేశవులు కుమార్తె డీకే చైతన్య ఆధ్వర్యంలో జరిగిన స్నేహితుల దినోత్సవం సందర్భంగా దోస్త్ టీమ్ వారిచే చేపట్టిన కార్యక్రమానికి హాజరయ్యారు. ముఖ్య అతిథులుగా చిత్తూరు ఈస్ట్ పోలీస్ స్టేషన్ సీఐ నిత్య బాబు, గంగాధర నెల్లూరు జనసేన పార్టీ ఇన్చార్జ్ యుగేందర్, జనసేన పార్టీ నాయకులు యశ్వంత్,భారత్ తధితరులు పాల్గొన్నారు. డీకే చైతన్య ఆదికేశవులు మాట్లాడుతూ, పిల్లలకి ఎలాంటి సహాయం కావాలన్న ఎలాంటి ఇబ్బంది లేకుండా వారికి కావలసిన వస్తువులు వారికి కావలసిన ఆర్థిక సహాయం అందజేస్తారని తెలిపారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం కొరకు స్థలం కేటాయించండి.

విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు ఎమ్మెల్యే నల్లారి కి వినతిపత్రం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యనిర్వహణ కార్యాలయం కొరకు స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి విశ్రాంత ఉద్యోగుల సంఘం నేతలు వినతిపత్రం సమర్పించారు. కలికిరి మండలం నగిరిపల్లి ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం కలిసి పుష్పగుచ్చాలు అందించి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు వృద్ధాప్యం రీత్యా అనేక ఆనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. చికిత్స లు మాస్టర్ హెల్త్ చెకప్ లు వంటి వాటి కొరకు మరియు విద్యా కార్యక్రమాలు, సర్వసభ్య సమావేశాల కొరకు కార్యాలయం అవసరమని అన్నారు. కార్యాలయం కొరకు స్థలం కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పరిశీలిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి సి.సురేంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు ఆదినారాయణ రెడ్డి, కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్, సీ. నారాయణ రెడ్డి, కే. కృష్ణారెడ్డి, బీ.సరోజమ్మ,దేవేంద్ర,పీ.లక్ష్మయ్య,బీ.వెంకటరమణ,రమణారెడ్డి,రెడ్డి హుస్సేన్,కాంతమ్మ, సత్యనారాయణరావు, నారాయణమూర్తి, బసవయ్య, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

పెద్దపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జిపై ఆర్టీసీ బస్సు ఢీ కొట్టి ముగ్గురు యువకులు ఒకే కుటుంబంలోని వారు మృతి

మొలకలచెరువు, ఆగస్టు 3,మనం న్యూస్: అన్నమయ్య జిల్లాలో ఆదివారం రాత్రిఘోర రోడ్డుప్రమాదం జరిగింది. ముగ్గురు యువకులు దుర్మరణం చెందారు. మొలకలచెరువు ఎస్ఐ నరసింహుడు తెలిపిన వివరాలు.. మండలంలోని వేపూరికోట పంచాయితీ, కూటగుల్లపల్లికి చెందిన వెంకటేష్, తరుణ్, మనోజ్ లు ద్విచక్ర వాహనంలో మొలకల చెరువుకు వెళ్లి వస్తుండగా, ఆర్టీసీ బస్సు పెద్దపాలెం ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద ఢీ కొట్టింది. ఈ ఘటనలో అన్నదమ్ములు ముగ్గురు అక్కడి కక్కడే మృతి చెందారని తెలిపారు

మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధం

ట్రాఫిక్ ఎస్సై భాస్కర్

ప్రొద్దుటూరు, ఆగష్టు 3, :మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమని ట్రాఫిక్ ఎస్సై భాస్కర్ తెలిపారు. ఆదివారం ఆయన డి.ఎస్.పి భావన ఆదేశాల మేరకు పట్టణంలో వాహనాలు తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా వాహనాలు నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపడం చట్ట విరుద్ధమన్నారు. మైనర్లు వాహనాలు నడిపే విషయంలో తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని తెలిపారు. పదేపదే మైనర్లు వాహనాలు నడపడం వల్ల వాహనాలు సీజ్ చేస్తామని వివరించారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం

1983 – 84 బ్యాచ్ కి సంబంధించిన తిరుపతి నెహ్రూ మున్సిపల్ హై స్కూల్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల కలయికతో ఘనంగా స్నేహితుల దినోత్సవం ను జరుపుకున్నామని కందారపు మురళి ఒక ప్రకటన లో తెలిపారు. ఆదివారం స్థానిక పై వైస్రాయ్ హోటల్లోని సెమినార్ హాలులో పూర్వ విద్యార్థులు కలుసుకొని పాత స్మృతులను నెమరు వేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. 42 ఏళ్ల తర్వాత కలుసుకోవడం కొందరికి ఉద్విగ్నంగా మారింది. పూర్వ విద్యార్థుల సంఘం తరఫున కందారపు మురళి కేఎల్ వర్మలు ప్రతి ఏడాది స్నేహితుల దినోత్సవాన్ని తిరుపతిలో నిర్వహిస్తున్నారు. దీనికి సుదూర ప్రాంతాలలోని మిత్రులు పాల్గొనడం వారికి ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షులు కందారపు మురళి, ప్రధాన కార్యదర్శి కే లోకేశ్వర్ వర్మ, పగడాల అర్జున్ , ఆర్ఆర్ శ్రీనివాస్ , జయచంద్ర, శ్రీనివాసులు, సుబ్బారావు, రమేష్, బి సుబ్రహ్మణ్యం, మన్నేపల్లి బాలకృష్ణ, కందారపు సురేంద్ర, బివి రాయ్, ముని, చంద్రమౌళి, చెంగయ్య, గురుమూర్తి,గిరి,బాల, శేఖర్ రాజు, శ్రీనివాస్,ఉమా,క్రిష్ణయ్యలు ఈ సందర్భంగా మాట్లాడుతూ తమది అపూర్వ కలయిక గా అభివర్ణించారు. తిరుపతి నగరంలో మరి ఏ ఇతర పూర్వ విద్యార్థులు 42 ఏళ్లుగా ప్రతి ఏడాది కలుసుకుంటున్న పరిస్థితి లేదని తెలిపారు. తమ సంఘం తరఫున పలు సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టుగా పూర్వ విద్యార్థుల సంఘం తరఫున నేతలు వివరించారు.

ఫ్రెండ్షిప్ డే సందర్భంగా ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ఫ్రెండ్షిప్ విషెస్ తెలిపిన కార్యక్రమం

కౌన్సిలర్ దాము, జాకీర్,ఉమాపతి

కుప్పం ఆగస్టు 3 మనం న్యూస్: కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి ఫ్రెండ్షిప్ డేసందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కుఫ్రెండ్షిప్ డే విషెస్ తెలిపారు.ఈకార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, మైనార్టీ అధ్యక్షుడు జాకీర్ , మాజీఎంపీటీసీ ఉమాపతి తదితరులు పాల్గొన్నారు

ఎలక్షన్ పూర్తయ్యేంతవరకు ప్రజలు పోలీసులకు సహకరించండి

ఎలక్షన్ కోడ్ తో పాటు 30 పోలీస్ యాక్ట్: డి.ఎస్.పి పార్థసారథి

రామకుప్పం ఆగస్టు 3 మనం న్యూస్: రామకుప్పం మండలం, సంబంధించి మనీంద్రం గ్రామం ఎంపీ టిసి బై ఎలక్షన్ కు సంబంధించి,జూలై 30నుండి ఆగస్టు 1 వతేది వరకు, నామినేషన్స్ ప్రక్రియలో బాగంగా ఎంపీడీవో ఆఫీస్ రామకుప్పం వారివద్ద నామినేషన్స్ వేసినారు. ఈ ప్రక్రియకు సంబదించి ఎలాంటి ఫిర్యాదులు పోలీస్ వారికి అందలేదు.ఎలక్షన్ ప్రక్రియ ఇప్పటివరకు ప్రశాంతంగా జరిగినది అలాగే ఎలక్షన్ ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకుప్రజలు పోలీసు వారికి సహకరించి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో ముగించుటకుసహకరించవలసినదిగా కోరడమైనది. ఈ సందర్భంగా ఎలక్షన్ కోడ్ తో పాటు 30 పోలీస్ యాక్ట్ కూడాఅమల్లో ఉంది కాబట్టి ప్రజలు గ్రహించాలని కుప్పం డి ఎస్పీ పార్థసారథి తెలిపారు.

మల్లప్ప కొండపై ఆలయ గోపుర నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం జయప్రదం చేయండి

మండల పార్టీ అధ్యక్షుడు టి ఎం బాబు నాయుడు

కుప్పం ఆగస్టు 3 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, గుడుపల్లి మండలం, సంగనపల్లి పంచాయతీ శ్రీ స్వర్ణగిరి మల్లేశ్వరస్వామి దేవాలయ అభివృద్ధికి రూ.3కోట్ల 80 లక్షలను మంజూరు చేసినందుకు మల్లేశ్వర స్వామి భక్తుల తరపున కృతజ్ఞతలు అలాగే 4వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు మల్లప్ప కొండపై ఆలయ గోపుర నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ అధ్యక్షులు, కడ డెవలప్మెంట్ అథారిటీ పొలిటికల్ అధ్యక్షులు డా.కంచెర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, కుప్పం మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు ఆర్.చంద్రశేఖర్, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్, డా.సురేష్ బాబు, తితిదే పాలక మండలి సభ్యుడు శాంతారం, గుడుపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు టి.ఎం. బాబుల అధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కావున భక్తులందరూ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు టిఎం బాబు తెలిపారు

బాలసుబ్రమణ్య స్వామి ఆడికృత్తిక పత్రికను ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అందజేసిన

మున్సిపాలిటి అధ్యక్షుడు రాజ్ కుమార్

కుప్పం ఆగస్టు 3 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించి బైపాస్ రోడ్డు, కమతమూరు క్రాస్ లో నెలకొన్న శ్రీ ప్రసన్న బాలసుబ్రమణ్య స్వామి దేవస్థానం నందు ఈనెల 16 వ తేదీ ఆడికృతిక సందర్భంగా పత్రికను ప్రభుత్వ విప్,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు అందించి ఆహ్వానించినారు కడ అడ్వైజర్ టిడిపి మున్సిపల్ అధ్యక్షులు ఎస్ రాజ్ కుమార్ , వినయ్ మరియుకమిటీ సభ్యులు అందజేసినారు

రోడ్డు ప్రమాదంలో యువకుడికి తీవ్రగాయాలు

బి.కొత్తకోట ఆగస్టు 3 మనం న్యూస్ : మండలంలోని హార్సిలీహిల్స్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.వివరాల్లోకి వెళితే ఈడిగపల్లి మలుపు వద్ద అతివేగంతో ద్విచక్ర వాహనదారుడు రావడంతో అదుపు చేయలేక టాటా ఏస్ వాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.వెంటనే 108 వాహనానికి స్థానికులు హుటాహుటిన సమాచారం అందించారు.క్షతగాత్రుడిని 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.ఈ ప్రమాదంపై బి.కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.